క్లుప్తంగా

'ఈటల'ను కలిసిన నాయకులు



దామెర: హుజూరాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌ను మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు వేల్పుల సుధాకర్ (వాజ్‌పేయి) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సుమారు 25 ఏళ్లుగా పార్టీ బలోపేతానికి అహర్నిషలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు తనవంతుగా కష్టపడుతానని తెలిపారు. ఈ సందర్భంగా ఈటల అతన్ని అభినందించారు. ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయ్‌చందర్ రెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామం నుంచి మూలతాళ్ళ మీదుగా పరకాలకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కొప్పుల సర్పంచ్ గోలి మాధురి, స్థానిక నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు సామల మధుసూదన్, నాయకులు మహేందర్‌రెడ్డి, గుర్రం రవీందర్, అట్ల తిరుపతి, గుర్రం సుధాకర్, మామిడి శోభ శంకర్, మామిడి అశోక్, భద్రయ్య, వెంకన్న, రాజయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

'మేరి మిట్టి.. మేరా దేశ్'



కమలాపూర్: మండలంలోని శంభునిపల్లిలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మేరి మిట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శివాలయంలో అమృత కలశానికి టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేసి మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్‌రెడ్డి, పోలింగ్‌బూత్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతిరెడ్డి, కనుకుంట్ల బ్రహ్మచారి, పిడిశెట్టి శ్రీనివాస్, వంగ కిరణ్, మోడెం తిరుపతి, మోడెం బాబు, పెండ్యాల నాగిరెడ్డి, ఆగారెడ్డి, గొంది ఆదిరెడ్డి, గోనె రాంబాబు, తుమ్మనపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఐనవోలు: త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అరవై సీట్లు కేటాయించాలని, సీఎం పదవి బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10 వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించతలపెట్టిన బీసీ సింహగర్జన సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అమరవాది రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని నంది సెంటర్‌లో బీసీ సింహగర్జన సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సామాజిక న్యాయం, సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం దక్కాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. మండల ఉపాధ్యక్షుడు ముక్కామల శ్రీనివాస్, జిల్లా నాయకులు కోట నర్సయ్య, తండ వెంకన్న, బొల్లెపెల్లి మహేష్, ఆడెపు దయాకర్, పొన్నాల రాజు, కొట్టం రాజు, పొన్నం శంకర్, బుర్ర దేవేందర్, రఘువర్మ, గడ్డం రాజు, మరాటి రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఆర్థిక సాయం



కమలాపూర్: మండలంలోని వంగపల్లిలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి గురువారం పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. అండగా ఉంటామన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి బీజేపీ కార్యకర్తలు

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ కార్యకర్తలు పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ పార్టీ మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని కౌశిక్‌రెడ్డి నూతనంగా చేరిన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊరూరా ఉట్ల పండుగ

ఎల్కతుర్తి: శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వల్బాపూర్ శివాలయం నుంచి గ్రామ పురవీధుల గుండా కృష్ణుడి విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివారి ఊరేగింపులో మహిళలు మంగళహారతులు పట్టి టెంకాలు కొట్టారు. అలాగే సూరారం గ్రామంలోని విజ్ఞాన్ విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు ఉట్టికొట్టి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ ధర్మకర్త, భవనారుషి, రామారావు, రవీందర్‌రావు, రత్నాకర్‌రావు, శివనారాయణ్‌సింగ్, రేవతి, కల్పన, కల్యాణి, రాణి, శ్రీలత, కరస్పాండెంట్ ప్రభాకర్‌రావు, హెచ్‌ఎమ్ సుధీర్‌కుమార్, శేహనాజ్, రాణిస్వేత, అసిఫా పాల్గొన్నారు.

దామెరలో..

దామెర: మండల కేంద్రంలోని డిస్నీల్యాండ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేశాధారణలతో అలరించారు. సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు కోలాటం, దాండియా నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టికొట్టారు. పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి, పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, సదయ్య, లక్ష్మీనివాసం, డైరెక్టర్లు దయ్యాల రాకేష్‌భాను, దీనేష్‌చందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు: మండలంలోని కక్కిరాలపల్లి శ్రీలక్ష్మీనృసింహ ఆలయంలో అర్చకులు జయకృష్ణ ఆచార్యుల ఆధ్వర్యంలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం గోదాదేవి, కృష్ణుడి ఉత్సవ విగ్రహాలకు పంచసూక్త పఠనం చేస్తూ పంచామృతాలతో అభిషేకం చేశారు. బాల కృష్ణుడిగా భావించి ఆరాధన, ప్రత్యేక పూజలు చేశారు. నక్షత్ర హారతి సమర్పించడంతో ఉదయం కార్యక్రమాలు పూర్తయ్యాయి. సాయంత్రం స్వామి వారికి ఊంజల్‌సేవ, ఉట్లు కొట్టే కార్యక్రమం విశేషంగా జరిపించారు. మంత్రపుష్పం, నీరాజనం, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంజర్ల రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ, కమిటీ సభ్యులు తాడెం మోహన్, నిమ్మాని వెంకటేశ్వర్‌రావు, కాటబోయిన కుమారస్వామి, అరూరి భిక్షపతి, మార్నేని వెంకటేశ్వర్‌రావు, ఆకుతోట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



దామెర: డిస్నీల్యాండ్ పాఠశాలలో సందడి చేస్తున్న విద్యార్థులు



శాయంపేటలో..



ధర్మసాగర్‌లో..



ఆత్మకూరు : ప్రత్యేక అలంకరణలో శ్రీవేణుగోపాలస్వామి



ఎల్కతుర్తి: వల్బాపూర్‌లో శ్రీకృష్ణుడి ఊరేగింపు..



ఐనవోలు : ఉత్సవ విగ్రహాలకు అభిషేకం చేస్తున్న అర్చకుడు

శాయంపేటలో..

శాయంపేట : మండల కేంద్రంలో పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద ఉట్టి కొట్టి యువకులు కేరింతలు కొట్టారు. అనంతరం నృత్యాలు చేసి సంబురాలు జరుపుకున్నారు. ఆ యువసేన అధ్యక్షుడు వడ్డెపల్లి శ్రీనివాస్, యువకులు పసునూటి తిరుపతి, బాసాని భాస్కర్, మార్త సుమన్, బాసాని బాలకృష్ణ, మార్త రాజు, రవి, క్రాంతి, రాజు, వికాస్ పాల్గొన్నారు.

ధర్మసాగర్(వేలేరు)లో..

ధర్మసాగర(వేలేరు): మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద విశిష్టమైన పూజా కార్యక్రమాలతో ఏర్పాటు చేసిన ఉట్టిని గ్రామ ఉప సర్పంచ్ సద్దాంహుస్సేన్ ఉట్టికొట్టారు. ఆయనకు ఆలయ చైర్మన్ గౌరిశెట్టి వెంకన్న నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు పిన్నింటి తిరుపతిరెడ్డి, రాంరెడ్డి, ముసుకుల రాజిరెడ్డి, సుంకరి పాపిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, పులుగు రాజిరెడ్డి, వెన్నవరం వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాఘవరెడ్డి, వెంకటయ్య, శ్రీకాంత్, ప్రభాకర్‌రెడ్డి, వేద పండితులు పరమేశ్వర్, విరన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఉట్టి కొడుతున్న విద్యార్థులు





ఆత్మకూరులో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శాయంపేటలో..

శాయంపేట : మండలంలోని గట్లకానిపర్తి నాగార్జున పాఠశాలలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో అలరించారు. విద్యార్థులు నృత్యాలు చేశారు. అనంతరం పాఠశాలలో ఉట్టికొట్టి ఉత్సాహంగా గడిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ వినీష్, కరస్పాండెంట్ గుర్రం అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అగ్రంపహాడ్ శ్రీవిశ్వభారతి పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

భారత్‌జోడో యాత్ర చెదరని ముద్ర



పాదయాత్ర చేస్తున్న నాయకులు

శాయంపేట : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ప్రజల మనస్సులో చెదరనిముద్ర వేసిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర గురువారంతో సంవత్సరం పూర్తైన సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు పాదయాత్ర చేశారు. దేశంలోని ప్రధాన సమస్యలైన ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రభుత్వాల దోపిడి, మతతత్వ రాజకీయాలపై యాత్రలో ప్రశ్నించి, ప్రజలు మేల్కొనేలా చేశారని అన్నారు. కార్యక్రమంలో రవి, వలీహైదర్, కుమారస్వామి, సాంబయ్య, రమేష్, రాజ్‌కుమార్, నాగరాజు, జంగారెడ్డి, వెంకటరాజురెడ్డి, రాజు, నరేష్‌రెడ్డి, ప్రపంచరెడ్డి, చిరంజీవి, కట్టయ్య, శ్రీనివాస్, చంద్రమౌళి, సుకుమార్, సదయ్య, వెంకటేశ్వర్లు, సుధాకర్, రాము, విష్ణు పాల్గొన్నారు.

'చేనేత'కు అండగా బీఆర్‌ఎస్



పాలాభిషేకం చేస్తున్న చేనేత కార్మికులు

దామెర: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తుందని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గండు రాము అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు రూ. 3016 పింఛన్, 5 లక్షల బీమా ప్రకటించిన సందర్భంగా మండలంలోని దుర్గంపేట్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రతిఒక్కరూ ముఖ్యమంత్రి సీఆర్‌కు అండగా నిలిచి బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పురాణం రాజేశ్వరీఈశ్వర్, చేనేత కార్మికులు సుదర్శన్, గడ్డం సదానందం, రవీదంర్, కుసుమ సాంబయ్య, బీఆర్‌ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు చెలుపూరి చంద్రయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పొడాల మధూకర్, నూకల వీరేశం, గునిగంటి సాయికుమార్, మాజీ సర్పంచ్ ఆవాల రవీందర్, గడ్డం రమేష్, ముత్యాల జుగున్ పాల్గొన్నారు.

ఓటుబ్యాంకు రాజకీయాలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

ఎల్కతుర్తి: రాబోయో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుకు నోచుకోని హామీలను ప్రకటిస్తూ కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని తెలంగాణ పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ (పీపీఐడీ)రాష్ట్ర అధ్యక్షుడు పోతునూరి సత్యనారాయణ ధ్వజమెత్తారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ విచ్చలవిడిగా మద్యం షాపులను ఏర్పాటు చేసి ప్రజలను తాగుబోతులను చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను, యువతను మత్తులో ముంచుతున్నారని ఆరోపించారు. 2018 డబ్ల్యూహెచ్‌వో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం దేశంలో రోజుకు సగటున 713 మంది మరణిస్తున్నారని తెలిపారు. ఆర్టికల్ 47 ప్రకారం ఆరోగ్య జీవన ప్రమాణవిద్య అందించాలనేది భారత రాజ్యాంగంలో ఉందన్నారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ సమాజాన్ని వంచిస్తున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 స్థానాల్లో పీపీఐడీ పార్టీ పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం రఘు, ముఖ్య సలహాదారుడు వెంకన్న, కాందారి జనార్దన్, ఎక్స్ ఎమ్మెల్యే జిల్లా స్థాయి నాయకుడు జంగోని శేఖర్, జన్ను రమేష్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు పంపిణీ చేయాలి

ఐనవోలు: రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిగుర్ల చేరాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం మండల కమిటీ సమావేశం జరుగగా ఆయన హాజరై మాట్లాడారు. గొల్ల, కురుమలు డీడీలు కట్టి ఏళ్ల గడుస్తున్నా ఇప్పటికీ పంపిణీ కాలేదని అన్నారు. జీఎంపీఎస్ మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు, సంగె శ్రీను, జక్కుల నర్సయ్య, ఉడుత భాస్కర్, బొమ్మకంటి యాకయ్య, రాజారపు సంపత్ పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎంఈ రుణాలపై కళాప్రదర్శన



రుణాలపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

శాయంపేట : సూక్ష్మ, మధ్యతరహా సంస్థల మంత్రిత్వశాఖ (ఎంఎస్‌ఎంఈ)ఆధ్వర్యంలో అందుతున్న రుణాలపై గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కళాప్రదర్శన చేపట్టారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ అందిస్తున్న రుణాలతో, వ్యాపారం చేసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 35 శాతం, జనరల్‌కు 15శాతం, వికలాంగులకు 25 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. ఏడోతరగతి ఉత్తీర్ణత సాధించిన ప్రతిఒక్కరూ వ్యాపారం చేసుకునేందుకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ ఎంఎస్‌ఎంఈ జీఓవి ఇన్ వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలని సూచించారు.

సంక్షేమ పథకాలు అందరికీ అమలు చేయాలి



ఆలయంలో ఆశీస్సులు తీసుకుంటున్న నాయకులు

పరకాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి గృహలక్ష్మి, దళితబంధు, బీసీబంధు, మైనారిటీబంధు పథకాలు అర్హులందరికీ అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బీజేపీ నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని లక్ష్మీపురం, హైబోతుపల్లి, వెంకటాపురం గ్రామాలను వారు సందర్శించి, శ్రీసీతారామాంజనేయస్వామి ఆశీస్సులు తీసుకున్నారు. గృహలక్ష్మి లబ్ధిదారుల జాబితాను పంచాయతీ భవనాల్లో అతికించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి కాకుండా స్థానిక ఎమ్మెల్యే తన అనుచరులకే మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. లక్ష్మీపురం గ్రామానికి నిధులు కేటాయించకుండా వేధించడం వలనే సర్పంచ్ పదవికి రాజీనామా చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రూరల్ అధ్యక్షుడు రవీందర్, వెంకటస్వామి, అశోక్, శివకుమార్, గొడిసి చిన్న, సురేష్, బాలాజీ, మురళి, సుధీర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కన్నీళ్లే మిగిలాయి



ర్యాలీలో మాట్లాడుతున్న లింగయ్య

ఐనవోలు: ప్రధానమంత్రి మోదీ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు కన్నీళ్లే మిగిలాయని సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ధ్వజమెత్తారు. మండల కేంద్రంతో పాటు వెంకటాపురం గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మోదీ పాలనలో పేదలకు కన్నీళ్లు, పెట్టుబడి దారులకు వరాలు, ప్రభుత్వ రంగాలను రక్షించాలి, మతోన్మాదం నశించాలి, రాజ్యాంగాన్ని రక్షించాలి, మోదీ డౌన్ డౌన్ అంటూ పెద్దెత్తున నినాదాలు చేశారు. అనంతరం లింగయ్య మాట్లాడుతూ సీపీఎం కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు క్షేత్రస్థాయిలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తున్నామన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించకుండా కేంద్రం మోసం చేస్తోందని ఆరోపించారు. దళిత, గిరిజన మైనారిటీలను టార్గెట్ చేస్తూ హత్యలు, హత్యాచారాలు చేయిస్తుందని ఆరోపించారు. విభజన చట్టంలో తెలంగాణకు అనేక వాగ్దానాలు చేసిన బీజేపీ ప్రస్తుతం మొండిచేయ్యి చూపుతుందని విమర్శించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అరకొరగా తీరుస్తుందని దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండెకారి మహేందర్, కుంకాల సత్యనారాయణరెడ్డి, మేకిరి మోహన్‌రావు, గోపాల్, శంకర్‌రెడ్డి, నర్సయ్య, యాకయ్య, మాణిక్యం, సృజన, పోచమ్మ, ఎల్లమ్మ, ఆనందం, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలి



మాట్లాడుతున్న దేవరకొండ అనిల్‌కుమార్

ఐనవోలు: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే అరూరి రమేష్ ఎంత మంది పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ నేత దేవరకొండ అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నియోజకవర్గంలోని నిరుపేదలు శిథిలావస్థలోఉన్న ఇళ్లలో నివసిస్తున్నారని, ప్రభుత్వం హామీ ఇచ్చిన డబుల్‌బెడ్రూంలు ఎక్కడ నిర్మించారో చెప్పాలని అన్నారు. గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో ఒక్క ఇళ్లు కూడ నిర్మించకపోవడం ఆయన పనితనానికి నిదర్శనమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గృహలక్ష్మి పేరిట కొత్త వ్యూహాలు రచిస్తున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే 'బంధు'లను ప్రకటించి, అధికారంలోకి రాగానే విస్మరిస్తుందని విమర్శించారు. దళితబంధు, బీసీ బంధు, మైనారిటీబంధు పథకాలను కేవలం ఎమ్మెల్యే అనుచరులకే కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. అభివృద్ధిపై ఎమ్మెల్యే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను టికెట్ ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాంపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర్, కోశాధికారి మహేష్, జిల్లా, రాహుల్‌రెడ్డి, నాతి సతీష్, సకినాల లింగయ్య, రవితేజ, నాగరాజు, మల్లేశం, శ్రీనివాస్, నరిగె కుమారస్వామి, శంకర్, రమేష్, ప్రభాకర్, నాగేష్ పాల్గొన్నారు.

గొల్ల, కురుమలు అభివృద్ధి చెందాలి

దామెర: రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కురుమల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని ఎంపీపీ కాగితాల శంకర్ అన్నారు. ల్యాదెళ్లలో ప్రభుత్వం అందించిన 6 యూనిట్ల గొర్రెలను గురువారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృద్ధికి ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ దీపిక, యాదవ సంఘం అధ్యక్షుడు కన్నెబోయిన రమేష్, ఉపాధ్యక్షులు పిడుగు అనిల్, బొంకూరి రవి, అమ్ముల కొమురయ్య, దేవేందర్, కుమారస్వామి, కొమురయ్య, రాజు, ఐలయ్య పాల్గొన్నారు.